

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 10, అక్టోబర్ 2025 పేజీలు - 8

### స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో
## శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి
## తిరుప్పావడ సేవ



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయ కుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటే శ్వర స్వామి వారికి అర్చకులు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. అనంతరం గురువారం కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణకోటికి ఆహార కొరత లేకుండా ఉండడం స్వామివారికి జరిపే అన్నకుటోత్స వాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని లడ్డు వడ తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు వేదమంత్రోచ్చారణలతో అర్పించి కర్పూర మంగళ హారతులు సమర్పిస్తారు. అదే విధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం అర్చకులు వేదమంత్రాలతో మంగళ ధనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు తిలకించి ఆనంద పరవశాలైనరు అనంతరం ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో నిర్వహించే స్వామివారి అన్న ప్రసాద వితరణలో సుమారు 3000 మందికి పైగా భక్తులు పాల్గొని నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరిం చారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీప కాంతుల మధ్య ఉయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు గురువారం కూడా స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

### స్థానిక సంస్థల నోటిఫికేషన్ పై
# స్టే విధించిన హైకోర్టు
### ఎన్నికల పై ముందుకు వెళ్లరాదని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ
### నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రభుత్వానికి ఆదేశాలు
### రాష్ట్ర బంద్‌కు బీసీల పిలుపు




**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

స్థానిక సంస్థల నోటిఫికేషన్ల పై గురువారం సాయంత్రం రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. ఎన్నికలపై ముందుకు వెళ్లరాదని కోర్ట్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలంటూ రాష్ట్ర సర్కార్‌కు ఆదేశాలు ఇచ్చింది. అదేవిధంగా రిప్లై రిప్లైస్ దాఖలు చేసేందుకు పిటీషినర్లకు రెండు వారాల సమయం ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలపై వాడివేడిగా వాదనలు జరిగాయి ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించి షాకు ఇచ్చింది. ప్రభుత్వం తరపున న్యాయవాది రవి వర్మ వాదనలు వినిపించారు. అగ్రకులాలు ఉన్నది కేవలం 15% మాత్రమే వాళ్లకే నష్టం జరగనుంది. ఇంకా 33 శాతం మిగిలి ఉంటుంది. వాళ్లకి ఏ విధంగా నష్టం లేదు. 15% ఉన్నవాళ్లు ఎలా రిజర్వేషన్లు అడ్డుకుంటారని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్లపై 50% నియంత్రణ రాజ్యాంగంలో ఎక్కడ పేర్కొనలేదన్నారు. ఎమ్మార్ బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ కేసును ఉదహరించిన రవి వర్మ. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీచేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. ఎంతోకాలంగా ఎదురుచూసిన స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంతో ఆశావాహులు నిరాశకు గురవుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో గ్రామాలలో ఎన్నికల అడాహుడి కనిపించింది. గురువారం నుండి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నామినేషన్లు ఈరోజు నుంచి ప్రారంభం కావాల్సినపటికి ఒక్క దేవరకొండ డివిజన్లో మాత్రమే బిజెపి నుండి రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా మొదటి రోజు భూమి కాలేదు. ఎంతో ఆశగా ఎదురు చూసిన స్థానిక సంస్థల అభ్యర్థులకు హైకోర్టు స్టే తో నిరాశ నిష్పరులకు లోనయ్యారు. నాలుగు వారాల తర్వాత కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు ఇవ్వడం చూస్తుంటే ఇంతలో ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపించడం లేదనిపిస్తుంది.

## పాఠశాల విద్యార్థుల సంక్షేమం... భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
### మాస్టర్ మైండ్స్ పాఠశాల సీజ్

**నల్గొండ జిల్లా బ్యూరో**

పాఠశాల విద్యార్థుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రత్యేకించి విద్యార్థుల భద్రత పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని అన్నారు. గత నెల 4న నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్‌లో ఉన్న మాస్టర్ మైండ్స్ పాఠశాలలో బస్సు కిందపడి మృతి చెందిన చిన్నారి జశ్విత కేసు విషయం బాధాకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ మాస్టర్ మైండ్స్ పాఠశాల సంఘటన పై విచారణ సందర్భంగా యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా తేలిందని, ముఖ్యంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తనిఖీలో కూడా బస్సు ఫుట్ బోర్డు ఎత్తుగా ఉండడం, బస్సులో ఆయా లేకపోవడం, గ్రిల్స్ లేకపోవడం, పాఠశాల గ్రౌండ్లో విద్యార్థులు తిరుగుతున్నప్పటికీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడం వంటి అంశాలు విచారణలో దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అందువల్లనే మాస్టర్ మైండ్స్ పాఠశాలను సీజ్ చేయడం జరిగిందని, అయితే పాఠశాలలో చదివే విద్యార్థులకు నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో మానవతా దృక్పథంతో నోటీసులు జారీచేసి పాఠశాలను తాత్కాలికంగా మాత్రమే సీజ్ చేయడం జరిగిందని, అంతేకానీ ఎలాంటి కక్ష సాధింపు చర్య కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ఉందని తెలిపారు.జిల్లా పాలనాధికారిగా, ఒక తల్లిగా తీసుకున్న ఈ చర్య పై తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు, ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ సైతం ఆలోచించాలన్నారు. పాఠశాలల్లో జరిగే ఇలాం టి సంఘటనలను తల్లి దండ్రులు కూడా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మాస్టర్ మైండ్స్ పాఠశాల బస్సు సంఘటన విషయంలో హైకోర్టు పూర్వాపరాలను పరిశీలించిన మీదట పాఠశాల యాజమాన్యంపై కొత్తగా చర్యలు తీసుకొనే స్వేచ్ఛను జిల్లాయంత్రాంగానికి ఇస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మాస్టర్ మైండ్స్ పాఠశాల ఉదంతాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, విద్యార్థుల భద్రత దృష్ట్యా త్వరలోనే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఆడిట్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## ఏసీబీకి చిక్కిన చిట్యాల తహశీల్దార్ కృష్ణనాయక్
### - రూ.2 లక్షలు నగదు స్వాధీనం - నాంపల్లి కోర్టుకు తరలింపు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల తహశీల్దార్ కృష్ణ నాయక్ లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఫిర్యాదుదారుని నుండి రెండు లక్షలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా పట్టుకున్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ సర్వే నంబర్ 172 లోని వ్యవసాయ భూమి యొక్క మ్యుటేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి, గుండ్రాంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 167లోని వ్యవసాయ భూమికి సంబంధించిన సర్వే నివేదికను చిట్యాల ఎస్ఐకి సమర్పించడానికి 2లక్షలు డిమాండ్ చేశారు. ఫిర్యాదును అందుకున్న నల్గొండ రేంజ్ యూనిట్ ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. తహశీల్దార్ కృష్ణ, సహకరించిన రమేష్‌లను అరెస్టు చేసి ఏసీబీ నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

సూర్య విలేకరులు కావలెను

నల్గొండ జిల్లాలోని డిండి, పి.ఏ.పల్లి, దేవరకొండ, కనగల్, దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి త్రిపురారం. సూర్యాపేట జిల్లాలోని చిలుకూరు, మోతె, అనంతగిరి. విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో - 9440137060

# కాట్నం సతీష్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పలువురు ప్రముఖులు





హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన బిసి సంఘం యువ నాయకులు కాట్నం సతీష్ గౌడ్ ఆకస్మికంగా మరణించినారు. విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళి పూల మాలతో వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించడం జరిగినది. తగనంతరం వారి పాడే మోసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కాట్నం సతీష్ గౌడ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని ఎల్లప్పుడూ ఆకాంక్షిచేవారని వారిని కోల్పోవడం చాలా భాధకారం అని హైకోర్ట్ న్యాయవాది, ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ సందర్భంగా బాధతప్పత హృదయంతో గుర్తు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, కాట్నం నాగరాజు గౌడు, గ్రామ తాజా మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్, నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# యువత కొత్త ఆలోచనలు చేయండి

## బావితరాలకు మార్గాన్ని వేయండి

## సంస్థ వ్యవస్థపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్




భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఎన్జీవో ఆర్గనైజేషన్ 11వ సమావేశం నవ భారత్ డిగ్రీ కళాశాలలో జరిగింది దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమా రో అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ, యువత కొత్త ఆలోచనలు చేయండి. భావితరాలకు మార్గం వేయండి. అని మీ ఆలోచనలు సకారం చేసే ఇది ఒక చర్చవేదిక యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ కొత్త కొత్తగా ఆలోచించండి కొత్త ఆవిష్కరణ సృష్టించండి మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ యువత నవకల్పనలు సృష్టించండి నవ భారతా న్ని నిర్మించండి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నవ భారత్ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ మీరు ఆలోచించండి మీ అభివృద్ధి దేశ అభివృద్ధిగా చాటండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం జాయింట్ సెక్రెటరీయేంపాల కొండల్ రెడ్డి, ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్, జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్గా జుల వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, సంపత్ కుమార్ గౌడ్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు ద్వారా పారదర్శకత



కోదాడ, మేజర్‌న్యూస్ : సమాచార హక్కు వారోత్సవాల సందర్భంగా కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "సమాచార హక్కు" పై సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా, వక్తగా కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య పాల్గొన్నారు. ముందుగా సమాచార హక్కు గురించి కళాశాల సీనియర్ అసిస్టెంట్ కె.శాంతయ్య మాట్లాడుతూ ఈ సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో అధికారులకు బాధ్యత పారదర్శకత పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రధాన వక్త ఉయ్యాల నరసయ్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం భారత ప్రజలకు సమాచారాన్ని పొందే హక్కు ఉంటుందని అన్నారు. దీని ద్వారా ఉద్యోగస్తుల్లో, పాలనాధికారుల్లో జవాబుదారితనాన్ని పెంచడానికి, అవినీతిని అరికట్టడానికి ఇది మరింత ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పౌరులకు కావాల్సిన సమాచారాన్ని అధికార యంత్రాంగాన్ని అడిగినప్పుడు సకాలంలో వారు అందించాల్సిన బాధ్యత వారికి ఉంటుందని ఆయన గుర్తు చేశారు. సమాచార హక్కు అనేది పౌరుల వాక్ స్వాతంత్ర్యమని, భావ ప్రకటన స్వేచ్ఛలో ఒక భాగమని, ఈ చట్టాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ సమాచారంపై పౌరులకు సమాచారం ఉన్నప్పుడు నిఘా పెట్టడానికి అవకాశం ఉంటుందని, ఇలా ఉండటం వలన పాలించే వాళ్లను సమర్థవంతంగా పనిచేసే టట్లు చూడడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత ప్రధాన న్యాయమూర్తి పై దాడి

## ప్రజల పై దాడిగా పరిగణించాలి

## ఆర్.జనార్ధన్




ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆర్.ఎస్.ఎస్, బీజేపీ మతోన్మాద అరాచక శక్తుల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ తెలిపారు.సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై బూటు విసరడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గురువారం ఆలేరు అంబేద్కర్ విగ్రహం ముందు సి.పీ.ఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే, సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు? దేశవ్యాప్తంగా ప్రజల పై, ఆదివాసీల పై, ప్రజాస్వామిక వాదులపై జరుగుతున్న దాడులు అత్యంత ఆందోళనకరమని,దళిత ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణించాలన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఐక్యంగా ఆర్.ఎస్.ఎస్, బీజేపీ సాగిస్తున్న అరాచకాలను ఎదిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి,జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య,నాయకులు చిరబోయిన కొమురయ్య,అన్ రెడ్డి బాల్‌రెడ్డి,మామిడాల బాల మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, చింతకింది సత్యనారాయణ, వంగాల నర్సింహారెడ్డి, దార యాదగిరి, కల్లెపు చంద్రయ్య, ఇక్కిరి బీరయ్య,కోల క్రాంతి, సుంచు రాములు, సుంచు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

## అధికారులను ఆదేశించిన ఎన్నికల అధికారి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా వ్యాప్తంగా నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లాలో మొదటి విడతగా మండలాల్లో, 10జెడ్పిటిసి, ఎంపీటీసీ 84 స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హనుమంత రావు తెలిపారు గురువారం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి, యాదగిరిగుట్ట, రాజాపేట ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, హనుమంత రావు అధికారులను ఆదేశించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకి సంబందించి జరగనున్న నోటిఫికేషన్ విడుదల,నామినేషన్ ప్రక్రియ కై చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.ప్రతి సెంటర్ లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ వేసే అభ్యర్థులు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ సెంటర్లోలో అడిగి తెలుసుకోవచ్చు అన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగ కుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో ఆర్వో, ఏ ఆర్వో ఏమేమి చెక్ చేయాలో క్షుణ్ణంగా కలెక్టర్ వివరించారు. మొదటి విడతలో అడ్డగూడూరు, మోత్కూర్, ఆలేరు, ఆత్మకూర్ యం, బొమ్మలరామారం, గుండాల, మోటకొండూర్, రాజాపేట తుర్కపల్లి యాదగిరిగుట్ట మండలాలలో ఎన్నికల నిర్వహించేందుకు గురువారం నుండి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. తగిన ఏర్పాట్లు చేశామన్నారు. నామినేషన్ ప్రక్రియ జరిగే ఈ మూడు రోజులు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బీసీలను మోసం చేసేందుకే రిజర్వేషన్ల డ్రామా



మునగాల, మేజర్‌న్యూస్ : బీసీలను మోసం చేయడానికి 42% రిజర్వేషన్ల కల్పిస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రామా ఆడిందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ 22 నెలల రేవంత్ రెడ్డి పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా 6 గ్యారెంటీలు 420 హామీల అమలులో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాలం వెలదీశాడని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా గ్రామీణ ప్రాంతాలలో పాలన పడావు పెట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని గొప్పగా మాయమాటలు చెబుతూ కాలం వెళ్ళదీసి, నేడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు నందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆడిన స్థానిక సంస్థల ఎన్నికల డ్రామా రాష్ట్రంలోని బీసీలకు, ప్రజలకు ఓటర్లకు అర్థం అయిపోయింది అని ఆయనఅన్నారు, దేశంలో న్యాయ నిపుణులు సీనియర్ రాజకీయవేత్తలు నెత్తి నోరు కొట్టుకుని రేవంత్ రెడ్డి చెప్పిన 42 శాతం రిజర్వేషన్లు సాధ్యపడదని చట్ట ప్రకారం రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని మొరపెట్టుకున్న మొండిగా రేవంత్ ప్రభుత్వం మోసం చేసేందుకే హడావుడిగా చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లకు బిల్లు పెట్టి ఆమోదించి, గవర్నర్ దగ్గర రాష్ట్రపతి దగ్గర ఆమోదం ముద్ర లేకుండానే ఎన్నికలకు వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రాష్ట్ర హైకోర్టు విధించిన స్టే నిర్ణయంతో బీసీలను రేవంత్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేసిందనే విషయం అర్థమయిపోయిందని మొదటి నుండి బిఆర్ఎస్ పార్టీ చెప్పిందే నేడు నిజమైందని ఆయన తెలిపారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి మద్దతుగా

# ఓట్ చోర్ నిరోధక సంతకాల సేకరణ



ఆలేరు, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీకి మద్దతుగా "ఓట్ చోర్ గద్దీ చోడ్" సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న, డీసీసీ అధ్యక్షులు అన్నెం సంజీవరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు నీలం పద్మ పాల్గొన్నారు. నీలం పద్మ మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఓటు చోరీ ప్రజల భవిష్యత్తును దోచుకోవడమేనని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే ఈ ఉద్యమం లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమైనదని, దాన్ని దొంగిలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానపరుస్తున్నట్టేనని నీలం పద్మ హెచ్చరించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగంతో ప్రజల నిర్ణయాన్ని తిరగరాస్తోందని, బోగస్ ఓటింగ్, మద్యం, డబ్బు పంపిణీ వంటి చర్యల ద్వారా ఎన్నికల్లో గెలుస్తోందని ఆమె విమర్శించారు. ప్రతి ఓటు విలువైనదని, "మీ ఓటు-మీ సర్వం" అన్న నినాదంతో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. నీలం పద్మ, దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ ద్వారానే మూడోసారి అధికారంలోకి వచ్చిందని విమర్శిస్తూ, రాబోయే రోజుల్లో ప్రజల ఆదరణ కాంగ్రెస్‌పార్టీకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేంద్ర రెడ్డి, మార్కెట్ చైర్మన్ చైతన్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జాల వనజ, మండల పార్టీ అధ్యక్షులు రేణుక, ఝాన్సీ, కళ విజయలక్ష్మి, జిల్లా, మండల కమిటీ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజ్యాంగం పై జరిగిన దాడిగా చూడాలి



హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ : సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ బిఆర్‌గవాయిపై జరిగిన దాడి దేశ రాజ్యాంగంపై జరిగిన దాడిగా చూడాలని టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు.గురువారం పట్టణంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గవాయిపై దాడిచేసిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పార్టీలకు అతీతంగా అందరూ ఖండించాలన్నారు. మనువాద, మతోన్మాద శక్తుల్ని ఎదురించి రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధశాఖల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌ల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు, ఉపాధి కూలీలకు బకాయి వేతనాలు తక్షణమే ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నరసింహారావు, వెంకన్న, రాజేష్, నాగరాజు, రాము పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

చౌటుప్పల్, మేజర్ న్యూస్: స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య సూచించారు. గురువారం స్థానిక సంస్థల ముందస్తు తయారీలో ముఖ్య నాయకుల సమావేశం స్థానిక క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల లో గ్రామల వారిగా ప్రభారీలను నియమించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య, నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలి. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ ఎంపీపి ఉప్పు భద్రయ్య, వెల్గ రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, బోబ్బిళ్ళ మురళి, బొంగు జంగయ్య, ఎండి హన్నుభాయ్, మొగుదాల రమేష్, బోడిగె బాలకృష్ణ, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, బండిమీది మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజెఎఫ్ మండల అధ్యక్షుడిగా గుండగాని రాముగౌడ్



తుంగతుర్తి మేజర్ న్యూస్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టియుడబ్ల్యూజెఎఫ్ తుంగతుర్తి మండల కమిటీని సూర్యాపేట కార్యదర్శి తుంగతుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ వంగాల వెంకన్న పర్యవేక్షణలో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు గుండగాని రాముగౌడ్ ఎన్నికయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఇరుగు సైదులు, కోశాధికారిగా పళ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గుండగాని రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా అక్కినపల్లి రాములును గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుండగాని రాము మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా టీడబ్ల్యూజెఎఫ్ పనిచేస్తుందని అన్నారు.

# కోర్టు స్టే విధించడంతో ఆశావాహుల ఆశలకు ఆవిరి

## ఏ ఊరిలో, ఏ గల్లీలో చూసినా ఎలక్షన్ టాపిక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : హైకోర్టు స్టే విధించడంతో స్థానిక ఎన్నికల్లో పోటీ నిలబడే ఆశావాహుల్లో ఆశలు ఆవిరి అయినాయి. 20 రోజుల నుంచి వినాయక చవితి, దసరాకు గ్రామాలలో ఉండి ప్రతి ఒక్కరితో పరిచయాలు పెంచుకుంటూ దసరాకు ఖర్చులు పెట్టిన వాళ్ళు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. గ్రామాలలో నిశ్శబ్ద విప్లవం చోటు చేసుకోంది. శుక్రవారం, శనివారం నామినేషన్ల గడువు ఉందనుకొని వివిధ పార్టీల నాయకులు గురువారం నాడు మీటింగులు పెట్టుకొని అధిష్టానానికి వాళ్ల అభ్యర్థులను తెలియజేశారు. సాయంత్రం కోర్టు స్టే రావడంతో వివిధ పార్టీల నాయకులు తల పట్టుకున్నారు. ప్రతి గల్లీలో, ప్రతి ఊరిలో ఎక్కడ చూసినా ఎలక్షన్ గురించే టాపిక్. అంతా కోర్టుపైనే భారం అంటు నిట్టుర్చారు.

# విద్యా ప్రయివేటీకరణ

కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడానికి బీజేపీ సర్కారుకు ఓటేసిన రెండు తెలుగు రాష్ట్రాల పాలక పార్టీలూ ప్రభుత్వాలూ తాజాగా విద్యా ప్రయివేటీకరణకు తెరలేపాయి. ప్రస్తుతం పేదలకు ఉన్న అత్తెసరు అవకాశాలను అటు ఏపీ ప్రభుత్వం, ఇటు తెలంగాణ సర్కారు అందకుండా చేస్తున్నాయి. ఇప్పటికే విద్యా ఆరోగ్య రంగంలో ప్రయివేటీకరణ నేపథ్యంలో సామాన్య ప్రజలు అష్టకష్టాలు ఎదుర్కొంటున్న సంగతి తెలుసు. నిరుపేద విద్యార్థులకు చదువుకునే పరిస్థితులు దుర్లభం అవుతుండగా, మరోవైపు ఆరోగ్యం గాల్లో దీపంలా మారింది. దశాబ్దాలుగా ఆయా ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను ప్రోత్సహించ కుండా ప్రయివేటుకు పెద్దపీట వేస్తున్నాయి. ఈ తరుణంలో సమాజంలో 90శాతంగా ఉన్న సామాన్య పిల్లలకు చదువు గగన కుసుమమే అవుతున్నది. అందని మానిపండుగా మారింది.

ఇప్పటిదాకా పాఠశాలలు, కాలేజీలకే పరిమితమై ప్రయివేటీకరణ సాగగా, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని పాలకపార్టీలైన టీఆర్ఎస్, వైసీపీ ప్రభుత్వాల విధానాల నేపథ్యంలో ఏకంగా ప్రయివేటు విశ్వవిద్యాలయాలే కొలువు దీరనున్నాయి. దీంతో నిరుపేద విద్యార్థులకు చదువుకోవడానికి గల అవకాశాలూ పరిస్థితులూ కృశించిపోతున్నాయి. అలాగే చదువును ఖరీదు చేయగలిగిన ఉన్నత వర్గాలకే విద్య అందనుంది. విద్యావ్యవస్థను గాడిన పడేస్తానని, దారిలో పెడతానంటూ గాంభీర్యం మాటలు చెప్పిన టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్, తొలుత బడ్జెట్‌లో విద్యారంగానికి దాదావు 10శాతం నిధులు కేటాయించారు. అయితే ఈ కేటాయింవులు గత ఏడాదిలో ఆరుశాతానికే పరిమితం కావడం గమనార్హం. దీనిని ప్రశ్నిస్తే, ప్రభుత్వ ప్రాధాన్యతలు మారాయంటూ మళ్లీ దాటవేత మాటలు చెప్పుకుంటూ వస్తున్నారు. రేషనలైజేషన్ ద్వారా పిల్లలు లేరనే సాకుతో రాష్ట్రంలో దాదావు 4వేలకుపైగా స్కూళ్లను మూసేసారు. రాష్ట్రంలో జూనియర్ కాలేజీలు ప్రభుత్వరంగంలో 404 ఉంటే, ప్రయివేటులో 1700 ! ఇకపోతే 14 ఇంజినీరింగ్ కాలేజీలు ప్రభుత్వానివి కాగా, 180 ప్రయివేటుకు చెందినవి ఉన్నాయి!! ప్రస్తుతం ప్రభుత్వ పర్యవేక్షణలో 15 విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్నాయి.

తాజాగా టీఆర్ఎస్ సర్కారు అసెంబ్లీలో బిల్లుపెట్టి మరీ ప్రయివేటు యూనివర్సిటీలకు గ్రీన్‌సిగల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో రిలయన్స్, టెక్‌మహీంద్రా, టాటా, ఒవైసీ సంస్థలు ప్రయివేటులో విశ్వవిద్యాలయాలను స్థాపించి లాభాలను దండుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. తద్వారా విద్యావ్యాపారాన్ని మరింత విస్తృతం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నాయి. ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసేందుకు సర్కారే స్వయంగా పావులు కదువుతుండటం, కార్పొరేట్ వర్గాలకు సహకరిస్తుండటం ఎంతమాత్రం సహించరానిది. ఇదిలా వుండగా నెమ్మదిగా ప్రభుత్వం విద్యారంగానికి నిధుల కేటాయింవులు తగ్గిస్తూ వస్తున్నది. అంతెందుకు 2017-18, 2018-2019 ఆర్థిక సంవత్సరాలకు గాను ఫీజు రీయింబర్స్‌మెంటు నిధులు రూ.3459 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకుండా తొక్కిపెట్టింది. తద్వారా రాష్ట్రంలోని ఆయా వృత్తి విద్యాకోర్సులతో పాటు ఇతర చదువుల్లో ఉన్న 5 నుంచి ఆరు లక్షలమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో పడేసింది. అంతేగాక ఇంతకుముందే కోర్సులు పూర్తయినా, ఫీజులు చెల్లించకపోవడంతో వారి సర్టిఫికెట్లను ఇవ్వకుండా ఆయా విద్యాసంస్థలు పేద విద్యార్థులను సతాయిస్తున్నాయి. ఉద్యోగావకాశాలను సైతం కోల్పోవడానికి కారణమవుతున్నాయి. అలాగే గత ఐదేండ్లుగా స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లో దాదావు 25వేల పోస్టులను భర్తీచేయకుండా పెండింగ్‌లో పెట్టింది. ఇప్పుడు ప్రయివేటు యూనివర్సిటీల ద్వారా చదువును బహిరంగ వేలానికి అనుమతించింది. రాజ్యాంగ హక్కు అయిన రిజర్వేషన్లకు చెల్లుచీటీ పాడింది. 25శాతం స్థానికులకు సీట్లు ఇస్తామంటూనే, ఉన్నతవర్గాలకు మాత్రమే చదువుకునేలా చట్టబద్ధ అన్యాయానికి వొడిగడుతున్నది. తద్వారా టీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని కేజీ టూ పీజీ ఉచిత విద్య హామీని మూటగట్టి విసిరికొట్టింది. రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా ఉన్న వామపక్షాలు, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు, ఎన్జీవోలు, తల్లిదండ్రుల సంఘాలు, స్టూడెంట్ యూనియన్లు గొంతు చించుకుని విద్యా ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్నా, అటు కేంద్రంలోని బీజేపీ, ఇటు రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలకు చీమకుట్టినట్టయినా లేకపోవడం దారుణం. ఇప్పటిదాకా ఉపాధి, పరిశ్రమలు, సెజ్‌ల పేర ప్రభుత్వ, రైతుల విలువైన భూములకు ఎసరుపెట్టిన విషయం అందరికీ ఎరుకే. తాజాగా ప్రయివేటు విశ్వవిద్యాలయాల పేర మరోసారి భూసంతర్పణకు టీఆర్ఎస్ సర్కారు సిద్ధమవుతున్నది. మానవవనరుల అభివృద్ధికి ఎంతో కీలకమైన విద్యారంగానికి నిధులు భారీగా కేటాయించాలని, అనేక కమిషన్లు చెప్పినా పాలకపార్టీలు పెడచెవిన పెడుతున్నాయి. సాధారణ కుటుంబాలకు చెందిన పిల్లలు ఎక్కడ చదవాలో అర్థంకాని పరిస్థితులు నెలకొనడం ఆందోళనకరం.

కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడానికి బీజేపీ సర్కారుకు ఓటేసిన రెండు తెలుగు రాష్ట్రాల పాలక పార్టీలూ ప్రభుత్వాలూ తాజాగా విద్యా ప్రయివేటీకరణకు తెరలేపాయి. ప్రస్తుతం పేదలకు ఉన్న అత్తెసరు అవకాశాలను అటు ఏపీ ప్రభుత్వం, ఇటు తెలంగాణ సర్కారు అందకుండా చేస్తున్నాయి. ఇప్పటికే విద్యా ఆరోగ్య రంగంలో ప్రయివేటీకరణ నేపథ్యంలో సామాన్య ప్రజలు అష్టకష్టాలు ఎదుర్కొంటున్న సంగతి తెలుసు. నిరుపేద విద్యార్థులకు చదువుకునే పరిస్థితులు దుర్లభం అవుతుండగా, మరోవైపు ఆరోగ్యం గాల్లో దీపంలా మారింది. దశాబ్దాలుగా ఆయా ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను ప్రోత్సహించ కుండా ప్రయివేటుకు పెద్దపీట వేస్తున్నాయి. ఈ తరుణంలో సమాజంలో 90శాతంగా ఉన్న సామాన్య పిల్లలకు చదువు గగన కుసుమమే అవుతున్నది. అందని మానిపండుగా మారింది.

ఇప్పటిదాకా పాఠశాలలు, కాలేజీలకే పరిమితమై ప్రయివేటీకరణ సాగగా, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని పాలకపార్టీలైన టీఆర్ఎస్, వైసీపీ ప్రభుత్వాల విధానాల నేపథ్యంలో ఏకంగా ప్రయివేటు విశ్వవిద్యాలయాలే కొలువు దీరనున్నాయి. దీంతో నిరుపేద విద్యార్థులకు చదువుకోవడానికి గల అవకాశాలూ పరిస్థితులూ కృశించిపోతున్నాయి. అలాగే చదువును ఖరీదు చేయగలిగిన ఉన్నత వర్గాలకే విద్య అందనుంది. విద్యావ్యవస్థను గాడిన పడేస్తానని, దారిలో పెడతానంటూ గాంభీర్యం మాటలు చెప్పిన టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్, తొలుత బడ్జెట్‌లో విద్యారంగానికి దాదావు 10శాతం నిధులు కేటాయించారు. అయితే ఈ కేటాయింవులు గత ఏడాదిలో ఆరుశాతానికే పరిమితం కావడం గమనార్హం. దీనిని ప్రశ్నిస్తే, ప్రభుత్వ ప్రాధాన్యతలు మారాయంటూ మళ్లీ దాటవేత మాటలు చెప్పుకుంటూ వస్తున్నారు. రేషనలైజేషన్ ద్వారా పిల్లలు లేరనే సాకుతో రాష్ట్రంలో దాదావు 4వేలకుపైగా స్కూళ్లను మూసేసారు. రాష్ట్రంలో జూనియర్ కాలేజీలు ప్రభుత్వరంగంలో 404 ఉంటే, ప్రయివేటులో 1700 ! ఇకపోతే 14 ఇంజినీరింగ్ కాలేజీలు ప్రభుత్వానివి కాగా, 180 ప్రయివేటుకు చెందినవి ఉన్నాయి!! ప్రస్తుతం ప్రభుత్వ పర్యవేక్షణలో 15 విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్నాయి. తాజాగా టీఆర్ఎస్ సర్కారు అసెంబ్లీలో బిల్లుపెట్టి మరీ ప్రయివేటు.

## ఇంటి డాక్యుమెంట్లు పోయినవి

యాదగిరిగుట్ట పట్టణానికి సంబంధించిన కూరపాటి విష్ణుమూర్తి తండ్రి లక్ష్మి నరసయ్య శ్రీరామ్ నగర్ యాదగిరిగుట్ట ఇంటి నెంబర్ 2-154/11 ఇంటికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెంబర్ 935/1991 పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు 9948938404.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ బాకీ కార్డు ఆవిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బాకీ కార్డులను ప్రారంభించి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మహిళలకు 2500, దివ్యాంగులకు 6000, వృద్ధులకు 4000 పెన్షన్, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి ఆడబిడ్డలకు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీ, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, రైతు భరోసా, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12000 ,ఆటో కార్మికులకు 12000 హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 22 నెలలు గడుస్తున్నా అమలుకు నోచుకోలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ మాయమాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. మోసపూరిత కాంగ్రెస్ హామీలను నమ్మొద్దన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ



ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ కాందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, బందారపు లక్ష్మణ్ గౌడ్, హరీష్ యాదవ్,రంగ విశ్వనాథం, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్యాట చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు గుడిసె మధుసూదన్, నాయకులు సతీష, మల్లేష్, భాస్కర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు



మోత్కూర్, మేజర్ న్యూస్ : మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలో 5 ఎంపీటీసీ, 1 జడ్పీటీసీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీటీసీలకు ఇద్దరు ఆర్వోలు, జడ్పీటీసీకి ఒక ఆర్వోను నియమించారు. మోత్కూరు జడ్పీటీసీ స్థానం ఎస్సీ జనరల్‌గా రిజర్వ్ కాగా, ఎంపీపీ స్థానం కూడా ఎస్సీ జనరల్‌కే రిజర్వ్ అయినది. మండలంలో 5 ఎంపీటీసీ స్థానాలు ఉండగా పొడిచేడు ఎంపీటీసీ ఎస్సీ జనరల్, దాచారం బీసీ మహిళ, దత్తప్పగూడెం జనరల్, ముశిపట్ల జనరల్, పాటిమట్ల బీసీ జనరల్‌గా రిజర్వ్ అయ్యాయి. మండలంలోని 10 గ్రామాల్లో 13215 మంది ఓటర్లు ఉండగా 6528 మంది పురుషులు, 6687 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. దత్తప్పగూడెం, ముశిపట్ల ఎంపీటీసీల స్థానాల ఆర్వోగా మిర్యాల దామోదర్, దాచారం, పొడిచేడు, పాటిమట్ల ఎంపీటీసీల ఆర్వోగా బి.సత్యనారాయణ, జడ్పీటీసీ ఆర్వోగా అడిషనల్ డీఆర్డీఏ జి.సురేష్ నియమించబడ్డారు. డిఆర్‌డిఏ పిడి వి.నాగిరెడ్డి సందర్శించి పరిశీలించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

- కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు
- బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి





హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తాచాటాలని, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ నియోజక వర్గ సమన్వయకర్త ఒంటెద్ద నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నభీ అధ్యక్షతన మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో, 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, సబ్బండవర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐక్యమత్యంగా పనిచేసి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ప్రజలు సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాలను, అమలుగానీ హామీలను ఇచ్చి మోసిగించిన విధానాన్ని అర్ధమయ్యేలా వివరించాలన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడవద్ద న్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు స్థానిక సంస్థల ఎన్నికలే పునాదులని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడవద్దన్నారు.కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కరపత్రాలను ఆయన బిఆర్ ఎస్ శ్రేణులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ కెఎల్ఎన్‌రెడ్డి, షేక్ అలీ, మాజీ సర్పంచ్‌లు షేక్ సలీమా, పత్తిపాటి రమ్యనాగరాజు, అన్నెం శిరీషకొండారెడ్డి, గల్లా సైదులు,గువ్వల వీరన్న, మాజీ ఎంపిటిసి చీకూరి రాజారావు, మల్లెపల్లి వీరబాబు,కామిశెట్టి వెంకటేశ్వర్లు, కట్ట సతీష్, పరశురాం, సాముల మట్టారెడ్డి, ఉస్తేల లింగారెడ్డి, మల్లేపల్లి నరసింహారావు, గోలి శ్రీను, నాగేశ్వర రావు, మట్టయ్య, గండు సైదులు, మట్టయ్య, నారాయణ, చింతకుంట శ్రీను, హుస్సేన్ మియా, బ్రహ్మారెడ్డి, కృష్ణమోహన్, నరసింహారావు, వెంగళ్ రావు, గురువారెడ్డి, వీరమల్ల సుందరయ్య, శ్రీనివాస్, వెంకటరెడ్డి, గోపాల్, సైదులు, కాంతారావు, వీర బాబు, సురేందర్‌రెడ్డి, భద్రారెడ్డి పాల్గొన్నారు.

# సాంకేతిక కోర్సులతో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు జిల్లా కలెక్టర్



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. గురువారం భువనగిరి మండలం కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.. ఏటీసి సెంటర్‌లో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏఏ కోర్సుల్లో విద్యార్థులు శిక్షణ ఇస్తున్నారని విద్యార్థులకు అన్నివసతులుఅందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. విద్యార్థులు అందరూ కూడా కష్టపడి శ్రద్ధతో ట్రైనింగ్ పూర్తి చేసుకోవాలని సూచించారు. రాబోయే కాలంలో మొత్తం ఈ అడ్వాన్స్డ టెక్నాలజీ రంగంలో జాబ్ లు ఉంటాయని అన్నారు. డిగ్రీ ఇతర చదువుల ద్వారా మాత్రమే కాకుండా సాంకేతిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రైవేటు ఉద్యోగాలు కూడా పొందవచ్చును తెలిపారు ఏటీసీలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్ బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవాలి

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు

## విజ్ఞాన్స్‌లో ప్రారంభమైన ఎంబీఏ ఫస్టియర్ తరగతులు

విద్యార్థులు తమ జీవితంలో ఎదురైన అడ్డంకులను, సవాళ్లను నూతన అవకాశాలుగా మార్చుకోవాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. విద్యార్థులు కెరీర్‌లో రాణించడానికి ఆత్మ విశ్వాసం, నమ్మకం, క్రమ శిక్షణ, శ్రద్ధతో తమ చదువులను కొనసాగించాలని ఆయన సూచించారు. లక్ష్యాన్ని చేధించడంలో పట్టుదలే పెద్ద పెట్టుబడి అని, పట్టుదలతోనే లక్ష్య సాధన సాకారమవుతుందన్నారు. జీవితంలో ఏదైనా సవాళు ఎదురైతే, దాని నుంచి పారిపోకుండా.. ధైర్యంగా ఎదుర్కొవాలన్నారు. విజ్ఞాన్స్‌లో అత్యుత్తమ ఫ్యాకల్టీ ఉన్నారని, వారి సేవలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. క్లాసుల్లో పూర్తి ఏకాగ్రతతో పాఠాలు విని, అభ్యాసం చేయాలని చెప్పారు. విద్యార్థుల్లో చదువు, అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియని వివరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ వర్సిటీ మేనెజ్‌మెంట్ స్టడీస్ విభాగ అధిపతి ప్రొఫెసర్ సరితా సత్పతి, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోషణ మాసం కార్యక్రమాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పోషక ఆహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ సక్కుబాయి తెలిపారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ జెడ్పిహెచ్ఎస్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలు, గుడ్లు పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. యుక్త వయసు వచ్చిన అమ్మాయిలకు మాత్రమే వివాహాలు నిర్వహించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల సంరక్షణ కోసం టీచర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, పాఠశాల హెచ్ఎం కృష్ణవేణి, అంగన్‌వాడి టీచర్లు పారిజాత, బాధపల్లి స్వప్న, బాధపల్లి ప్రభావతి, లీలావతి, యాదమ్మ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** స్వచ్ఛత పోషకాహారం కలిసివచ్చినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం




సాధ్యమని సిడిపిఓ లావణ్య కుమారి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొంపెల్లి, జమస్తాన్ గ్రామాలలో గురువారం ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడుతూ పోషణ మాసం ఉద్దేశం ప్రతి కుటుంబంలో పోషకాహారం ప్రాముఖ్యతను పెంపొందించడం అని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండేలా చూడడమేనని తెలిపారు. చిన్నారుల ఎదుగుదలకు ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం మహిళలకు, గర్భిణీలకు పండ్లు, పాలు, గుడ్లు పంపిణీ చేశారు. అంగన్వాడి సిబ్బంది ప్రదర్శన బోర్డులు, పోస్టర్లు ద్వారా పోషకాహారం గురించి వివరించారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శివేష, ఎస్.కలమ్మ, ఏ.మల్లమ్మ, అంగన్వాడి టీచర్లు ఆయాలు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** అధిక పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్



సూపర్వైజర్ యశోద విద్యార్థులకు సూచించారు. గురువారం యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ మాసం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. బయట దొరికే చిరు ఫుడ్లు, జంక్ పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అధిక పోషకాలు ఉన్న ఆకుకూరలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచి చేస్తుందన్నారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆమె వివరించారు. ఆహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా ఎక్సర్సైజ్ చేయాలని విద్యార్థులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వాసుదేవరావు, అంగన్వాడి టీచర్ రజిత, పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

**భువనగిరి ప్రతినిధి :** ఐసిడిఎస్ భువనగిరి ప్రాజెక్టు రామగిరి సెక్టార్ లోని



హన్మాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసం సందర్భంగా ఆహారంలో చక్కెర మరియు నూనె వినియోగాన్ని తగ్గించుకోవడానికి సమాజ స్థాయిలో తల్లులకు అవగాహన కల్పించిన భువనగిరి ప్రాజెక్టు ఏ సి డిపిఓ పి.యామిని, రామగిరి సెక్టార్ సూపర్వైజర్ ఎస్ ఉమా వివరించారు అంతేకాకుండా పోషణ మాసం సందర్భంగా ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. అదేవిధంగా పోషక విలువలుతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లులు అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి ఉమారాణి నవ్య ఆయా కవలమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక శ్రీమంతాలు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ స్వరాజ్యం మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన ఆహారం జాగ్రత్తల గురించి వివరించారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, మున్నిసా అంగన్వాడీ టీచర్లు ఆయాలు గర్భవతులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రోత్సవాలలో లక్కీ డ్రా విజేతకి ప్లాట్ రిజిస్ట్రేషన్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామంలో శ్రీ శివరామ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఏర్పాటుచేసిన లక్కీ డ్రాలో గెలుపొందిన చిట్యాల మండల పరిధిలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రూపాని రాజుకి గురువారము చిట్యాల మండలంలోని చినకాపర్తి గ్రామంలో గల 150 గజాల ప్లాటును రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ శివరామ దుర్గా కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రమోద్ రెడ్డి, వెదిరే రాజిరెడ్డి, మర్రి నితిన్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో

# కాన్సిరాం 19వ వర్ధంతి



గుర్రంపోడ్, మేజర్ న్యూస్ : ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షం మహా రాజ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కాన్సిరాం 19వ వర్ధంతి వేడుకలను గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ కాన్సిరాం ఆశ సాధనలకు అనుకూలంగా ధర్మ సమాజ పార్టీ పని చేస్తుందని ఆయన ఆశలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో మేము పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ మహేష్ మండల నాయకులు శంకర్ నాగార్జున శివ జూన్తుల గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

# మార్వాడి గోబ్యాక్

## జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కురుపాటి సుదర్శన్



చండూరు, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమం తర్వాత అంతటి మహోత్తర ఉద్యమం మార్వాడి గోబ్యాక్ మూమెంట్ ఆ ఉద్యామాన్ని బుజాన వేసుకున్న యస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి కుల, ప్రజా సంఘాలను కలుపుకొని జేఏసీగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే నల్లగొండ జిల్లా చండూర్ డివిజన్ తుమ్మలపల్లి గ్రామానికి చెందిన కురుపాటి సుదర్శన్ ను తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమించడం జరిగింది. కురుపాటి సుదర్శన్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న నన్ను గమనించిన రవి విద్యార్థి ఉద్యమంలోకి తీసుకోవడం, రాష్ట్రం రాగానే మా రాష్ట్రంలో మా వాటా అనే నినాదంతో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ల ఉద్యమం కొనసాగిస్తూ ఆ ఉద్యమంలో నన్ను నల్గొండ జిల్లా అధ్యక్షునిగా నియమించడం రిజర్వేషన్లు రాగానే తెలంగాణ రాష్ట్రాన్ని మార్వాడీలు పీడిస్తున్న విధానాన్ని పసిగట్టి మార్వాడి గో బ్యాక్ ఉద్యమాన్ని రచించి ఆ ఉద్యమంలో నన్ను కూడా క్రియాశీలక పాత్ర పోషించే విధంగా తోడ్పాటు చేస్తూ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమించిన పిడమర్తి రవికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ము చేయలేదు భవిష్యత్తులో కూడా చేయనని తెలియజేస్తు మార్వాడి గో బ్యాక్ ఉద్యమంలో నా వంతు క్రియాశీలక పాత్ర పోషిస్తానని తెలియజేశారు.

# ఎమ్మార్వో కార్యాలయానికి ప్రింటర్ బహుకరణ



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల గ్రామానికి చెందిన దేవినేని సీతారామయ్య పెద్ద కుమారుడు దేవినేని నలంద శ్రీనివాస్ రిటైర్డ్ ఆర్మీ ఎయిర్‌ఫోర్స్ అధికారి 22 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్‌ను స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి బహుకరించారు. జాతీయ ఎయిర్‌ఫోర్స్ డే సందర్భంగా గురువారం దేవినేని సీతారామయ్య చిన్న కుమారుడు కోడలు దేవినేని తరుణ్ నళిని దంపతులు తహసిల్దార్ సరితకు అందజేశారు. కార్యాలయ అవసరాల నిమిత్తం ప్రింటర్ను అందజేసిన దేవినేని సీతారామయ్య కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా తహసిల్దార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొదలైన జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియ

## జడ్పిటిసి, ఎంపిటిసిలకు దాఖలు కాని నామినేషన్లు




తిరుమలగిరి మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్థానిక సంస్థల షెడ్యూల్ ఇటీవలే విడుదల చేసింది. అందులో భాగంగా తిరుమలగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం జడ్పిటిసి, ఎంపిటసి స్థానాలకు నామినేషన్ ప్రక్రియ మొదలైంది. ఒక జడ్పిటిసికి ఒక కౌంటర్‌ను, 6 ఎంపిటిసి స్థానాలకు రెండు కౌంటర్లుగా ఏర్పాటు చేశారు. నామినేషన్ ప్రక్రియకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. సాయంత్రం వరకు జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు ఎవరు నామినేషన్‌లు దాఖలు చేయలేదని జడ్పిటిసి రిటర్నింగ్ అధికారి రమేష్‌బాబు, ఎంపిటిసి రిటర్నింగ్ అధికారులు విష్ణుమూర్తి, బురానుద్దీన్లు తెలిపారు.

# నికరంగా నిలబడి పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి : తుమ్మల వీరారెడ్డి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నికరంగా పోరాటం చేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుల, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నారీ ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంని ప్రజలు ఆదరించి పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిపించాలని కోరారు. సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎంపీటీసీజడ్పిటిసి స్థానాల్లో సిపిఎం పోటీ చేస్తుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం ను ప్రజలు ఆదరించి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో పేద, మధ్య తరగతి ప్రజలకు, కార్మికులకు,రైతు కూలీలకు రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. అటవీ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని,విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో పలు సమస్యల పై పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంని గెలిపించాల్సిన అవసరం పేద, మధ్యతరగతి ప్రజానీకానికి, కార్మిక, రైతాంగ వర్గాలపై ఉందన్నారు. హైకోర్టు నాలుగు వారాలు నోటిఫికేషన్ పై స్టే విధించినప్పటికీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇంకా నిర్ణయం ప్రకటించలేదన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని బట్టి జరిగే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, సయ్యద్ హాశం, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కథల పుస్తకాలు ఉచితంగా అందజేత

## బాల సాహిత్య పుస్తకాలను అందజేస్తున్న రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత, ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి నల్గొండ మండలంలోని మర్రిగూడ ప్రాథమిక పాఠశాలకు, ఉన్నత పాఠశాలకు కథల పుస్తకాలు అందజేశారు. గురువారం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాల్గొని తాను రాసిన మొలకలు, బంతిపూలు బహుమతి, ఊగుతున్న ఉయ్యాల వంటి కథలు, గేయాల పుస్తకాలతో పాటు అనేక బాల సాహిత్య పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ విద్యార్థులు కథల పుస్తకాలు చదవడం వల్ల నైతిక విలువలు పెంపొందడమే కాకుండా పఠనాభివృద్ధి జరుగుతుందని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఈ పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగేందుకు కథలు చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల భాస్కర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ పాఠశాలకు వచ్చి గ్రంథాలయ పుస్తకాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సుప్రియ, సురేందర్, శ్రీనివాస చారి, జ్యోతి, కోమటిరెడ్డి అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు, చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

### - ఏహెచ్ టీయు పోలీస్ అధికారులు

### - రఘునాథపురం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల అవగాహనలో సదస్సు

రాజపేట, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశలోనే చదువుతో పాటుగా భారతీయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాచకొండ పోలీస్ కమీషనరేట్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టీయూ) పోలీసు అధికారులు అన్నారు. గురువారం రాజపేట పోలీసు స్టేషను పరిధిలోని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాలల చట్టాలు, సైబర్ నేరాలు, భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏహెచ్ టీయూ ఎస్ఐలు జి.వెంకట్ శ్రీను,కె.రాములు నాయక్, యం.డి. ఖలీల్ అహ్మద్, మహిళా ఏఎస్ఐ మీనా కుమారి విద్యార్థిని, విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించి చట్టాలపై వారి అనుమానాలను నివృత్తి చేశారు. రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు, ఎల్.బి.నగర్ ఎస్వోటీ ఇంచార్జ్ అడిషనల్ డీసీపీ ఎం.డీ షాకీర్ హుస్సేన్ ఆదేశాలతో రాచకొండ జోన్ పరిధిలో నేరాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యం చేస్తున్నామని వివరించారు. బాల కార్మికుల వ్యవస్థ, నిర్బంధంగా బాలలచే పని చేయించడం, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా వంటి అంశాలు తీవ్రమైన నేరాలని తెలిపారు. బాలికలను వేధించడం, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండటం, ప్రయాణాలలో టి.సేఫ్ అప్లికేషన్ ఆప్ ఉపయోగించడంపై విద్యార్థులకు పూర్తిగా వివరించామని రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వాడకం, కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, భారతీయ సాక్ష్యా అధినియమ్ లపైన అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో డయల్ - 112 కు కాల్ చేస్తే అన్ని అత్యవసర సేవలు వేగంగా పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ, ఉపాధ్యాయులు అపర్ణాదేవి, శ్రీనివాస చారి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, యాదయ్య, సరితా తదితరులు పాల్గొన్నారు.



# ఎం.జి.యూనివర్సిటీ వి.సీని కలిసిన డిగ్రీ కాలేజ్ యూనియన్ నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ వి.సి. అల్తాఫ్ హుస్సేన్‌ని మర్యాద పూర్వకంగా డిగ్రీ కాలేజ్ యూనియన్ నాయకులు కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సెమిస్టర్- I, III,V రెగ్యులర్‌తో పాటు "బ్యాక్ లాగ్" పరీక్షలను నిర్వహించాలని వినతి పత్రం అందజేశారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రెసిడెంట్ టీ.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్.సత్యం గౌడ్, కోశాధికారి (ఫైనాన్స్ సెక్రటరీ) హన్మంతు యాదవ్ (మాల్.భారతి కళాశాల) తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావం వల్ల కొట్టుకుపోయిన పేరూరు రోడ్డు



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని పేరూరు గ్రామం రోడ్డు వరద ప్రభావం వల్ల రోడ్డు కొట్టకపోవడం జరిగినది. రాజకీయ నాయకులకు ఉన్నత అధికారులకు బ్రిడ్జి వేయాలని గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ యువకులు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎడవెల్లి సుధారాణి నాగరాజు, ఉపసర్పంచ్ రామలింగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు పుల్లయ్య, రాయలపైన కొండల్, పిచ్చయ్య, మాజీ దేవస్థానం చైర్మన్ రామలింగయ్య, మబ్బుల్ శ్రీరాములు, గౌస్ బాబా హైమత్ మొగులయ్య, నాగయ్య, కొండల్, లింగయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జోరుగా పత్తి దళారీల దందా..!

## తస్మాత్ జాగ్రత్త ఆదమరిస్తే అంతే సంగతులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలో పత్తి దళారులు జోరుగా దంధాలు కొనసాగిస్తున్నారు. వర్షాలు పడుతున్నాయని చెప్పి చిన్న సన్నకారు రైతులకు మాయమాటలతో బురిడీ కొట్టించి రైతుల నడ్డి విరుస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. అప్పులు తెచ్చి రైతులు కష్టపడి పండించిన పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులకు పంగనామాలు పెడుతున్నారు. కొన్ని ఫెస్ట్ సైడ్ దుకాణ యజమానులు రైతులకు గతంలో రసాయన మందులు ఇచ్చి ప్రత్తి పంటను తమకే అమ్మాలని కండిషన్ పెడుతూ లక్షల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారు. తక్కువ పంట పండిన రైతులు నిల్వ ఉంచుకోవడానికి స్థలం లేక ఈ బురిడీ దళారీల మాటలు నమ్మి దారుణంగా మోసపోయి అప్పుల పాలవుతున్నారు. ఆరు నెలల రైతుల శ్రమను దోచుకుంటూ నమ్మకం ముసుగులో పత్తి దళారులు రైతు నెత్తిమీద గుదిబండ మోపుతున్నారు. పెద్ద కాంటాలతో ఇండ్ల వద్దకే వచ్చి బహిర్గతంగానే దళారులు హవా నడిపిస్తున్నారు. ఇలాగే కొనసాగితే దళారులే రాజ్యమేలుతారు తప్ప రైతుకు సరైన న్యాయం జరగదని పలువురు సూచిస్తున్నారు. ఈనెల 19వ తారీకు నుండి ప్రభుత్వం సిసిఐ కేంద్రాలను ప్రారంభించే అవకాశం ఉన్నందున చిన్న, సన్నకారు రైతులు తొందరపడి దళారుల చేతిలో మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి సాహస్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తస్మాత్ జాగ్రత్త కష్టపడి పండించిన పంటను దళారుల చేతిలో పెట్టొద్దని పలువురు సూచిస్తున్నారు.